క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అధికారులు



పోలింగ్ కేంద్రంలో వసతులు పరిశీలిస్తున్న మిర్యాలగూడ తహసీల్దారు హరిబాబు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం, పట్టణంలోని పలు కేంద్రాలను బుధవారం తహసీల్దారు హరిబాబు, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ పరిశీలించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ పోలింగ్ కేంద్రాలలో మౌలికవసతులను పరిశీలించి ఇంకా ఏమైనా ఉన్నాయా అనే విషయంపై ఆరా తీశారు.

ఉపాధిని దెబ్బతీస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ : చెరువు మట్టిని అనుమతులు లేకుండా తరలిస్తూ మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని అడవిదేవులపల్లి మత్స్యపారిశ్రామిక సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు చెన్నబోయిన సైదయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు సంఘం సభ్యులతో కలిసి మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బిల్లకంటి ఆంజనేయులు, మర్రి శ్రీను, హనుమయ్య, చెవిటి సైదయ్య, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, రవి, కృష్ణ, నర్సింహారావు, శ్రీకాంత్, రామయ్య, అంజి, శేఖర్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్‌నాయక్ కోరారు. బుధవారం పట్టణంలోని కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుని మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్‌ను ఈనెల 10వ తేదీ వరకు పొడిగించినందున ప్రతి ఉద్యోగి అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

దుస్తుల పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్ దుబ్బతండాలో బుధవారం వలస కార్మికులకు ఫెయిత్ బంజార అనాథాశ్రమం నిర్వాహకులు, పాస్టరు ధీరావత్ హన్యానాయక్ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ ధీరావత్ రమాబాయి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

త్రిపురారం : విద్యుదాఘాతంతో గేదె మృతి చెందింది. మండలంలోని బొర్రాయిపాలెం గ్రామానికి చెందిన రైతు మొండికత్తి స్వాతి బుధవారం తన గేదెను మేత మేయడానికి పొలంలోకి వదిలింది. అప్పటికే వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా నిమిత్తం ఏర్పాటు చేసుకున్న 100 కేవీ ట్రాన్స్‌ఫారం ఎల్టీ లైన్ తెగిపడి ఉండడంతో గేదె దానికి తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. బోర్రాయిపాలెం పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ చనిపోయిన గేదెను పరిశీలించి పంచనామా చేశారు. చనిపాయిన గేదె విలువ రూ.70వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరింది.

పేలిన ట్రాన్స్‌ఫార్మర్

కొండమల్లేపల్లి: మండల పరిధిలోని గౌరికుంట తండాలోని బర్మాస్వామి దేవాలయం సమీపంలో బుధవారం హైటల్టేజీ కారణంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయింది. తండాకు చెందిన రమావత్ కృష్ణనాయక్ సొంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ తెప్పించి మంటలను అదుపు చేశాడు. దీంతో స్థానికులు రమావత్ కృష్ణను అభినందించారు.

మెకానిక్ షాపు ధ్వంసం



డిండి : ఈదురుగాలులకు లేచిపోయిన మెకానిక్ దుకాణం పైకప్పు రేకులు

డిండి: మండల పరిధిలోని రత్నతండాలో మంగళవారం రాత్రి వీచిన బలమైన ఈదురు గాలులకు రోడ్డు వెంట రేకులతో ఏర్పాటు చేసుకున్న మోటార్ మెకానిక్ షాపు పైకప్పు లేచిపోయి ధ్వంసమైంది. దీంతో షాపులోని మోటార్లకు సంబంధించిన సామగ్రితో పాటు రేకులు చెల్లాచెదురుగా పడ్డాయి. దాదాపు రూ.60 వేల వరకు నష్టం జరిగిందని షాపు యజమాని సభావత్ పాండు తెలిపారు.

ఈత చెట్లు కాల్చేశారని ఫిర్యాదు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అజ్మాపురం గ్రామంలో ఈత చెట్లు కాల్చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గౌడ గీత సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అజ్మాపురంలో దహనమైన ఈత చెట్లను ఆయన పరిశీలించి గుడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు .కార్యక్రమంలో జిల్లా రాములు,సురేష్‌గౌడ్,లక్ష్మయ్యగౌడ్, భిక్షమయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్ ఉన్నారు.

విధుల్లో అలసత్వం వహించొద్దు

● మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాసరావు



పీఓ, ఏపీఓల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాసరావు



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో అధికారులు, సిబ్బంది తమ విధుల్లో అలసత్వం వహించొద్దని ఆర్డీఓ, ఆర్ఓ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఓ, ఏపీఓలకు ఏర్పాటు చేసిన మూడో విడత శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ సమయంలో పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, తహసీల్దార్లు హరిబాబు, శ్రీనివాస్‌శర్మ, జవహర్‌లాల్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ధ్వంసమైన ఇంటిని పరిశీలించిన ఆర్డీఓ

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామంలో మంగళవారం సాయంత్రం వచ్చిన గాలివాన బీభత్సానికి కంభంపాటి మహేందర్ ఇంటి పైకప్పు రేకులు లేచిపోయాయి. షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోని సామగ్రి కాలిపోయింది. విషయం తెలుసుకున్న ఆర్డీఓ శ్రీనివాసరావు బుధవారం పరిశీలించి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తగిన సాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు, ఆర్ఐ సత్యనారయణ తదితరులున్నారు.

మూడో విడత శిక్షణ ప్రారంభం

దేవరకొండ: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మూడో విడత శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. దేవరకొండ నియోజకవర్గ పరిధిలో విధులు నిర్వహించనున్న పోలింగ్ సిబ్బందికి ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆర్డీఓ శ్రీరాములు పర్యవేక్షించారు. శిక్షణలో భాగంగా మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పోలింగ్ నిర్వహణ, మాక్‌పోలింగ్, ప్రిసైడింగ్ అధికారుల రిపోర్టులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ఆర్డీఓ సూచించారు. కార్యక్రమంలో ట్రైనర్లు రాజశేఖర్, శ్రీనివాస్, రమేష్,ఇద్దయ్య, తదితరులున్నారు.

గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

● కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి



హాలియా: యువ సమ్మేళనంలో మాట్లాడుతున్న రఘువీర్‌రెడ్డి

హాలియా : ఎంపీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నల్లగొండ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. బుధవారం హాలియా పట్టణంలో నిర్వహించిన సాగర్ నియోజకవర్గ యువ సమ్మేళనం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టేందుకు సిద్ధమయ్యారని తెలిపాఱు. దేశంలో రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయమన్నారు. సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీ ఇచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కోరారు. జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండేటి మల్లయ్య, పున్నా కైలాష్ నేత, కాకునూరి నారాయణ గౌడ్, యడవెల్లి నరేందర్‌రెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, సాగర్ ఇంచార్జ్ లక్ష్మి, నాయకులు విజయ్‌కుమార్ గౌడ్, నకిరేకంటి సైదులు, జగదీష్‌రెడ్డి, అంజి, ముని నాయక్, వినయ్, శ్రీకాంత్ ముదిరాజ్, సురేష్, హనుమంత్ రెడ్డి, దిలీప్‌రెడ్డి, జయంత్‌రెడ్డి, శ్రీనివాస్, రాజు, మహేష్, శ్రీకాంత్, కోటేష్ తదితరులు ఉన్నారు.

ప్రజలను మోసగించడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే..

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ ప్రజలను మోసగించడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కనపర్తి సత్యప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని సీతారాంపురంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. దేశం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మరోమారు బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీజేపీ సీనియర్ నేతలు రేపాల లక్ష్మీకాంతం, బంటు సైదులు, మూల రాజీరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పందిరి రవీందర్, రాంప్రసాద్, నాగరాజు తదితరులున్నారు.

నల్లగొండలో ఎగిరేది బీజేపీ జెండానే..

హాలియా : నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నె రంజిత్ యాదవ్ అన్నారు. బుధవారం అనుముల మండలంలోని యాచారం గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. నల్లగొండలో బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ అనుముల మండల అధ్యక్షుడు బైరబోయిన శంకర్, ఇరిగి రమేష్, కంటిగొర్ల రాజశేఖర్, అన్నెపాక పార్వతమ్మ, కొండ సైదమ్మ, ఇరిగి మహేశ్వరీ ఉన్నారు.

నేడు ప్రజాస్వామ్య పరిరక్షణ సభ

మిర్యాలగూడ టౌన్ : ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 6 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని యూటీఎఫ్ భవన్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ సభను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ జాడీ రాజు, ఖాదర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి-తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ తదితరులు హాజరవుతారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బీజేపీతో దేశానికి ఒరిగిందేమీ లేదు

● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మాడుగులపల్లి : పదేండ్ల బీజేపీ పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని.. పేదల సంక్షేమానికి చేసింది శూన్యమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మళ్లీ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే బడుగు, బలహీనవర్గాల రిజర్వేషన్లు రద్దు చేసే ప్రమాదముందని అన్నారు. ప్రధాని మోదీ విపక్షాల గొంతు నొక్కుతున్నారని, ప్రశ్నించే వారిపై అవినీతి ముద్ర వేసి జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. మోదీ పాలనలో మైనార్టీలతోపాటు హిందువులకూ అన్యాయం జరుగుతుందని ఆక్షేపించారు. దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచిపెడుతున్న బీజేపీకి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత, విద్యార్థులు, మేధావులు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపీపీ గోవర్ధిని, సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, నాయకులు వెంకటాచారి, సీతరాంరెడ్డి, యాదయ్య, రవి పాల్గొన్నారు.

హక్కులను వినియోగించుకోవాలి

డిండి: బాలికలు తమ హక్కులను వినియోగించుకోవాలని గ్రామ్య స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సుమలత సూచించారు. బుధవారం మండల పరిధిలోని గోనబోయినపల్లి, దేవత్‌పల్లితండాల్లో ఆ సంస్థ ఆధ్వర్యంలో కిశోర బాలికల గ్రూపు ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమ ంలో అంగన్‌వాడీ టీచర్లు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయక్ సవారీ మృతి పార్టీకి తీరనిలోటు

డిండి: మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు నాయక్ సవారీ మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ అన్నారు. బుధవారం చెర్కుపల్లిలో సవారీ మృతదేహానికి ఆయన పార్టీ కండువా కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి



మిర్యాలగూడలో నిరసన తెలుపుతున్న విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ కార్యకర్తలు



దేవరకొండలో దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలుపుతున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : భరత మాతను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అద్దంకి దయాకర్ హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అద్దంకి దయాకర్‌పై ఫిర్యాదు చేసిన అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నల్లగొండ బాగ్ కార్యదర్శి గంజి జనార్దన్, భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్, బీజేపీ నాయకులు అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, నవీన్, తళ్లం వెంకన్న, నాంపల్లి శ్రీరామ్‌కుమార్, రాపర్తి శ్రీనివాస్, మహేందర్, సతీష్, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి ఉన్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

దేవరకొండ: హిందూ దేవి, దేవతలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయడంతో పాటు కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ సంపత్, గుంటోజు రామకృష్ణ, ఐతరాజు శ్యామ్, కొప్పు రాజు, పగిళ్ల సాగర్, గణేష్, కృష్ణ, ఉన్నారు.

అద్దంకి దయాకర్‌పై చర్యలు తీసుకోవాలి

దేవరకొండ: హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అద్దంకి దయాకర్‌పై చర్య తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి సుధాకర్ కోరారు. బుధవారం దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడలోని శ్రీనివాస్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మిట్టపల్లి వెంకటేష్



దేవరకొండ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మిర్యాలగూడ : దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం కొత్తసామ్యతండా, శ్రీనివాస్‌నగర్, ఐలాపురం గ్రామాల్లో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టి రఘువీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఇచ్చిన మెజారిటీకి మించి ఓట్లు వేసి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు స్కైలాబ్‌నాయక్ పాల్గొన్నారు.

కాల్వపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారం

ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి, కాల్వపల్లితండాలో సీపీఎం అధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జంగిలి లింగయ్యయాదవ్, ప్రతాప్‌సింగ్, సాలయ్య,లింగయ్య, అంజయ్య, సైదులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ పట్టణంలో...

పట్టణంలోని 19వ వార్డులో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపునకు కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జెల్లా వెంకటేశ్వర్లు, కొర్ర లింగయ్య, శేఖర్, భిక్షం, జాన్ కాన్, బలేమియా పాల్గొన్నారు.

46వ వార్డులో..

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి వెంకటేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని 46వ వార్డులో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపునకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

దేవరకొండ: పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్, సీపీఐ నాయకులు బుధవారం దేవరకొండ మండల పరిధిలోని ఇద్దంపల్లి, జిల్లేపల్లి, పద్మట్‌పల్లి, పాత్లావత్‌తండా (పి),పాత్లావత్‌తండా(టి) గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే ఐదు న్యాయాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు జూలూరి ధనలక్ష్మి, ఆలంపల్లి నర్సింహ, శ్రీధర్‌రెడ్డి, వడ్త్య దేవేందర్, శిరందాసు కృష్ణయ్య, తిప్పర్తి రుక్మారెడ్డి, ఉన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ గమండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ గనల్లగొండ అభ్యర్థి కందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పస్నూరి యుగేందర్‌రెడ్డి, కైసర్ ఖాన్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఎలిమినేటి సాయి, గంధం సురేష్, శంకర్‌గౌడ్, కొడిదాల వెంకటయ్య, వరికుప్పల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

చందంపేట: కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పోల్యానాయక్‌తండా, ముదుదండ్ల, చందంపేట గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ నేనావత్ బుజ్జి, పీఏసీఎస్ చైర్మన్ జ్వాలా నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు తక్కెళ్లపల్లి, మాల్ వెంకటేశ్వరనగర్, నెల్వలపల్లి, వెంకటంపేట గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

వేములపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో చల్లబొట్ల చైతన్య, జానకమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్



కొండమల్లేపల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



యాద్గార్‌పల్లిలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



మిర్యాలగూడ : కొండ్రపోల్‌లో చికెన్ సెంటర్‌లో ప్రచారం చేస్తున్న కంచర్ల రమాదేవి

కొండమల్లేపల్లి : అసెంబ్లీ ఎన్నికలల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త మల్లికార్జున్ రెడ్డి, కడారి అంజయ్య, రమావత్ దస్రూనాయక్, టివిఎన్.రెడ్డి, కేసాని లింగారెడ్డి, మారం రవీందర్ రెడ్డి, రమావత్ తులసిరాం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని బుధవారం దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి విస్తృత ప్రచారం చేశారు. బీఆర్ఎస్ యువ నేత నల్లమోతు సిద్దార్థ, మాజీ ఏఎంసీ చైర్మన్ బైరం బుచ్చయ్యతో కలిసి చిరు వ్యాపారుల షాపుల వద్దకు ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ రంగారెడ్డి, షోయబ్, సైదులు, సాయన్నగౌడ్, సుబ్బారావు, వీరానాయక్, మల్లారెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

'కంచర్ల' గెలుపునకు కృషి చేయాలి

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకై కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్దార్థ, సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణంలోని శాంతినగర్ 27వ వార్డులో. రెడ్డి కాలనీ 20వ వార్డులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వెంట గౌస్ ఉన్నారు.

కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలి

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో పాదూరి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

పెద్దవూర: బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్ కోరారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య, రమావత్ శ్రీకర్, రాజేష్, శశిధర్‌రెడ్డి, బాషా పాల్గొన్నారు.

వేములపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి కోరారు. బుధవారం మండంలోని మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టి ఆయన మాట్లాడారు.కార్యక్రమాల్లో బొమ్మగాని వెంకటయ్య, జంగిలి నాగయ్య, అంకెపాక సైదులు, మధు,వెంకన్న పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కొత్త మర్రెడ్డి, పేర్ల లింగయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

త్రిపురారం : వంద రోజుల్లో అరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిన అబద్ధా కాంగ్రెస్‌కు ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ కోరారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి మాట్లాడారు. త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కామర్ల జానయ్య, గుండెబోయిన కోటేష్ యాదవ్, మజ్జిగపు వెంకట్ రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, వెంకటాచారి, శ్యాం సుందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: దేవరకొండ మండల పరిధిలోని తాటికోల్ గ్రామానికి చెందిన పలువురు బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ తలరాత మార్చే అవకాశం వచ్చిందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జూలూరి బాలనారాయణగౌడ్, మారుపాకుల సురేష్‌గౌడ్, అశోక్‌గౌడ్ తదితరులున్నారు.

సాగర్ ఎమ్మెల్యే సమక్షంలో..

గుర్రంపోడు : మండలంలోని చామలోనిబావి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కేసాని సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కేసాని నర్సింహారెడ్డి తమ అనుచరులతో కలిసి బుధవారం నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు ఎరుకల శంకర్‌గౌడ్, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, మరెడ్డి యాదగిరిరెడ్డి, కేసాని విజయసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..

చింతపల్లి : చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అండేకార్ వెంకటేశ్, అండేకార్ అశోక్ ఆధ్వర్యంలో 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

ఓటును.. నోటుకు అమ్ముకోవద్దు

● నల్లగొండ స్వతంత్ర అభ్యర్థి చొల్లేటి ప్రభాకర్



మిర్యాలగూడ : గ్రంథాలయంలో ఓటు అభ్యర్థిస్తున్న స్వతంత్ర అభ్యర్థి ప్రభాకర్

మిర్యాలగూడ టౌన్ : ఓటును నోటుకు అమ్ముకోకుండా మంచి నాయకుడిని ఎన్నుకోవాలని నల్లగొండ లోక్‌సభ స్వతంత్ర అభ్యర్థి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ కోరారు. బుధవారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంతో పాటు పోస్టాఫీసు వద్ద పింఛనుదారులు, ఉద్యోగులు, టీస్టాళ్ల వద్ద యువకులను ఓటు అభ్యర్థించారు. ఓటర్లు సారా చుక్క, నోటుకు అమ్ముడు పోకుండా ప్రజాస్వామ్య ఫోరం నుంచి పోటీ చేస్తున్న తనను ఆదరించాలని కోరారు. ఓటు ద్వారా మార్పు రావాలన్నారు. కార్యక్రమంలో ప్రజాస్వామ్య ఫోరం-తెలంగాణ నాయకులు పిచ్చయ్య, రాంమోహన్, రాజేశ్వరీ, శ్రీధర్, శ్రీకర్, శేఖర్ ఉన్నారు.